జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
గురువారం 19 నవంబర్ 2026 పేజీలు:13



4 వార్డ్ కౌన్సిలర్ జ్యోతి దేవరాజ్ కొత్త పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు

ఆలంపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి డివిజన్ పరిమితి)

అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీ 4వ వార్డు కౌన్సిలర్ జ్యోతి దేవరాజ్15 మందికి అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం సంతోషకరమని పేర్కొన్నారు.



ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ బీమాతో ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా

- పింఛన్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబరు 18 (ప్రజాజ్యోతి):

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు, డిజిటల్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గంలో ప్రతినెలా సుమారు రూ.11 కోట్ల పింఛన్ల పంపిణీ చేస్తూ వేలాది పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన ప్రజాప్రయోజన పథకాలను కొనసాగిస్తూనే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

- మిగతా 2 లో



అర్హుల ఓటు హక్కుకు రక్షణే ఎస్ఐఆర్ లక్ష్యం.!

- భారత్ సమ్మిట్ వేదికగా దేశ ప్రజాస్వామ్యాన్ని కించపరచడం తగదు:

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భండారి శాంతికుమార్



మహబూబ్‌నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

రాజకీయ విభేదాల పేరుతో అంత ర్జాతీయ వేదికలపై భారత ప్రజా స్వామ్య వ్యవస్థను, ఎన్నికల విశ్వస నీయతను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భండారి శాంతికుమార్ విమర్శించారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడంతోపాటు పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితాల రూపకల్పనే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

- మిగతా 2 లో



పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తుల పరిష్కారానికి డెడ్‌లైన్!

- జిల్లాలో 45,477 దరఖాస్తులు.. మరో 1,600 పరిశీలనలో

- ఈ నెల 20లోగా పెండింగ్

దరఖాస్తుల పరిష్కారం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా అందిన దరఖాస్తుల పరిశీలనను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఖుష్బూ గుప్తా వెల్లడించారు.

- మిగతా 2 లో

ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా కుటుంబ పెద్ద అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించనున్నట్లు చెప్పారు. నవంబర్ 19 నుంచి ఈ పథకం ప్రారంభం కానుందని వెల్లడించారు. నియోజకవర్గానికి ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించామని, ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యమన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, చేయూత పింఛన్లు వంటి పథకాలతో అన్ని వర్గాలకు మేలు చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, వ్యాపార అవకాశాలు కల్పిస్తూ వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి కరువు పరిస్థితులు ఎదురైనా రైతులు, ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిచరణ్ రెడ్డి, మార్కెట్ యార్డు అధ్యక్షురాలు నవనీత క్యామ రాజు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, మండల అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, సింగిల్ విండో అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, నాయకులు రవి నాయక్, వెంకట్రావు, మురళీధర్, నవీన్ రెడ్డి, ఆగారం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హుల ఓటు హక్కుకు రక్షణే ఎస్ఐఆర్ లక్ష్యం.!

మొదటిపేజీ తరువాయి

మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

అంతర్జాతీయ వేదికపై రాజకీయ విమర్శలా?

హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో అంతర్జాతీయ ప్రతినిధుల సమక్షంలో భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ప్రజాస్వామ్య ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడటం సమంజసం కాదన్నారు.ఇటలీ రాజకీయ నాయకుడు జియాకోమో ఫిలిబెక్ సమ్మిట్ వేదికపై కాంగ్రెస్ రాజకీయ నినాదాన్ని వినిపించినట్లు వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, భారత అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో విదేశీ ప్రతినిధుల జోక్యానికి అవకాశం కల్పించడం తగదని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం సంబంధిత అధికారులకు సమర్పించిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించాలని కోరారు. వీసా నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరిపి, ఆధారాలుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు.

ఓటరు జాబితాలో అక్రమ నమోదులకు చెక్ పెట్టాలి

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన అర్హుల పేర్లను చేర్చడం, మరణించిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం, చిరునామా మార్పులు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను పరిశీలించి సరిచేయడం ఈ ప్రక్రియలో భాగమని వివరించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగించకూడదని, అదే సమయంలో అనర్హమైన నమోదులు కొనసాగకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు. ఎస్ఐఆర్‌ను ఏదో ఒక మతానికి లేదా వర్గానికి వ్యతిరేకమైన చర్యగా చిత్రీకరించడం సరికాదని పేర్కొన్నారు. ఓటరు అర్హతను రాజ్యాంగం, ఎన్నికల చట్టాలు నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగానే నిర్ణయించాలని స్పష్టం చేశారు.

ఓటర్లూ.. మీ పేరు జాబితాలో ఉందో లేదో చూసుకోండి!

బూత్ స్థాయి అధికారులు చేపట్టే వివరాల ధృవీకరణకు ప్రజలు సహకరించాలని శాంతికుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఓటరు ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకపోతే ఫారం-6 ద్వారా కొత్తగా నమోదు చేసుకోవచ్చని, చిరునామా మార్పు లేదా వివరాల సవరణ కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటర్లకు అవగాహన కల్పించడం, అర్హులకు దరఖాస్తుల ప్రక్రియలో సహకరించడం రాజకీయ పార్టీల బాధ్యత అని అన్నారు. బీజేపీ కార్యకర్తలు, బూత్ స్థాయి ఏజెంట్లు తమ పరిధిలోని ఓటరు జాబితాలను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆధారాలతో ప్రశ్నించండి.. అపోహలతో గందరగోళం సృష్టించవద్దు

అర్హుల ఓటు హక్కును కాపాడటం, రాజ్యాంగబద్ధ సంస్థల జవాబుదారీతనాన్ని నిలబెట్టడం, దేశ ప్రజాస్వామ్య గౌరవాన్ని పరిరక్షించడం తమ సంకల్పమని భండారి శాంతికుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి చట్టబద్ధమైన పరిష్కార మార్గాలను అనుసరించాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పడాకుల బాలరాజు, వీరబ్రహ్మ చారి, సుదర్శన్ రెడ్డి, ఎగ్గని నర్సింహులు, నంబి రాజు, రవీందర్ రెడ్డి, పడాకుల సత్యం, ప్రతాప్ రెడ్డి, సామల నాగరాజు, ఆంజనేయులు, వేణు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తుల పరిష్కారానికి డెడ్‌లైన్!

మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 45,477 దరఖాస్తులు అందగా, క్షేత్రస్థాయి విచారణకు సంబంధించి సుమారు 1,600 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ ఈ నెల 20వ తేదీలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు జాబితా పునఃరూపకల్పన (డి నోవో) ప్రక్రియలో జిల్లాలో చేపడుతున్న చర్యలు, ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన పురోగతిని డిప్యూటీ ఎన్నికల కమిషనర్‌కు వివరించారు.



ఈసారి పెరిగిన దరఖాస్తుల సంఖ్య

గతంలో వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి సుమారు 10 వేల దరఖాస్తులు అదనంగా వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 45,477 దరఖాస్తులు అందగా, వాటిలో అధిక భాగం పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. క్షేత్రస్థాయి విచారణలో ఉన్న సుమారు 1,600 దరఖాస్తులను మరో రెండు రోజుల్లో పరిష్కరించేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.

పారదర్శకత, కచ్చితత్వానికి ప్రాధాన్యత

ఈ సందర్భంగా డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేటూరు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు విషయంలో భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు, ఆదేశాలను అధికారులు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో పారదర్శకత, కచ్చితత్వం పాటిస్తూ నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో కూడిన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ నవీన్, ఎన్నికల డీటీ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులకు ఘన సన్మానం

గద్వాల నవంబర్ 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):



నూతనంగా ఎన్నికైన గద్వాల జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్లు,జిల్లా అధికార ప్రతినిధిని ఘనంగా సన్మానించారు.గద్వాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బి.శంకర్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ రాజేంద్ర ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా వైస్ చైర్మన్లు బి.ఆర్. తిమ్మన్న,జి.రాము,దర్రెన్నతో పాటు జిల్లా అధికార ప్రతినిధి జంబయ్యను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి,ఎస్సీ వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇసాక్,యూత్ కాంగ్రెస్ గద్వాల తాలూకా వైస్ ప్రెసిడెంట్ గంజిపేట వంశీ,షాహిద్, వెంకటయ్య, వెంకటేష్, నర్సింలు, మాశప్ప, హన్మంతు,జయన తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత యూనిఫాంల పంపిణీ

మల్దకల్ నవంబర్ 18

(ప్రజా జ్యోతి ప్రతినిధి):



ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్‌లో ప్రభుత్వం ఉచితంగా అందించిన యూనిఫాంలను బుధవారం విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీలతా రెడ్డి,)అధ్యాపకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలతా రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందించిన రెండు జతల యూనిఫాంలను తప్పనిసరిగా ధరించి ప్రతిరోజూ కళాశాలకు హాజరుకావాలని సూచించారు. విద్యార్థులందరూ ఒకే రకమైన యూనిఫాం ధరించడం వల్ల వారిలో ఐక్యతా భావం పెంపొందడంతో పాటు క్రమశిక్షణ,మంచి సంస్కృతి అలవడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ చక్కగా చదువుకొని కళాశాలకు మంచి పేరు,గుర్తింపు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు,రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి,గోవర్ధన్ శెట్టి,రాఘవేంద్ర, మాధురి ,శ్రీకాంత్, సుధాకర్, రంగస్వామి, ఇఫ్తికార్,కమలహాసన్‌తో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గత పదేళ్ల బిఆర్.ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ముగింపు...

నేడు ప్రజా పాలనలో పెన్షన్ల పండుగ..

ఆలంపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు,చేయూత పెన్షన్ల పథకంలో భాగంగా నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా అయిజ పట్టణంలో పాత బస్టాండ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు సీతక్కకి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ూూ సంపత్ కుమార్ కి పాలాభిషేకం చేయడం జరిగింది అదేవిధంగాప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం అర్హులైన పేదలకు కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తోంది.ఈ నేపథ్యంలో అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ సూచన మేరకు అయిజ పట్టణంలోఅలంపూర్ అయిజ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా పెన్షన్లు మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క, అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం నిర్వహించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత పదేళ్ల పాలనలో కొత్తగా పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో అనేకమంది పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా పెన్షన్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. అలాగే పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సింగల్ విండో చైర్మన్,డైరెక్టర్లు, వార్డ్ ఇంచార్జీలు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాడల పర్వతాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి శుభాకాంక్షలు



రేవల్లి, నవంబరు 18 (ప్రజాజ్యోతి):



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాడల పర్వతాల జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు వాడల పర్వతాలు అందిస్తున్న సహకారాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి, ఎదుల మండల అధ్యక్షుడు పందెం సుఖేందర్ రెడ్డి, బాదేపల్లి సురేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జమ్మి మల్లేష్, భాస్కర్ రావు, ఉమ్మడి మండలాల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు జానకిరామ్, రేవల్లి మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కూర చందు కురుమయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లిగుండ్ల కాలనీలో 10 శాతం భూమికి రక్షణ కల్పించాలి!

- అక్రమంగా వేసిన ప్లాట్లను తొలగించి పార్కు ఏర్పాటు చేయాలి

అదనపు కలెక్టర్ నర్సింగరావు,

మున్సిపల్ కమిషనర్‌కు కాలనీవాసుల వినతి





ఆలంపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని ఏడో వార్డు పిల్లిగుండ్ల కాలనీలో సర్వే నంబర్ 826లో సుంకులమ్మ ఆలయం సమీపంలో ఉన్న 10 శాతం భూమిని కాపాడాలని కాలనీవాసులు అధికారులను కోరారు. అలాగే ప్రజా అవసరాల కోసం కేటాయించిన ఈ భూమిలో కొందరు ప్లాట్లు వేసినట్లు స్థానికులు ఆరోపించారు. అదేవిధంగాఈ నేపథ్యంలో పార్టీలకు అతీతంగా ఏకమై కాలనీవాసులు గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.అదేవిధంగాసర్వే నంబర్ 826లోని 10 శాతం భూమిని పరిశీలించి, అందులో అక్రమంగా వేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్లాట్లపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం వాటిని తొలగించాలని కోరారు. అలాగే ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములు కబ్జాలకు గురైతే భవిష్యత్తులో కాలనీవాసులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ భూమిని పరిరక్షించి, కాలనీలోని చిన్నారులు, వృద్ధులు, ప్రజలకు ఉపయోగపడేలా శాశ్వత ప్రాతిపదికన పార్కును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు, మున్సిపల్ యంత్రాంగం స్పందించి స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, భూమి హద్దులను నిర్ధారించి 10 శాతం భూమిని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. అలాగే కేవలం హామీలకే పరిమితం కాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మధు, రాయుడు, వెంకటేశు, పాపన్న, ఆచారి, అశోక్, రమేష్, రామన్ గౌడ్, ఆంజనేయులు తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

నిజమైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు

- అర్హుల ఎంపికకు క్షేత్రస్థాయి పరిశీలన

రేవల్లి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అధికారులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా రేవల్లి మండలం కేశంపేట గ్రామంలో ఎంపీడీవో అల్లి కీర్తన ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి ఆర్థిక, నివాస పరిస్థితులను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో సర్వే నిర్వహిస్తున్నామని, నిజమైన పేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్. అరవింద్ కుమార్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, సర్పంచ్ బాదేపల్లి రేవతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగిరెడ్డి, పూడూరు నాగశేషయ్య, బంకల రామస్వామి, బంకల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం... సంక్షేమమే మా సంకల్పం..

- వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన

పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం..

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు - అలంపూర్ నియోజకవర్గ మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు

- వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ

ఆలంపూర్ నవంబర్ 18(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ,నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసులు , మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ చేతుల మీదుగా నూతన పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారుఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం మరియు అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగేవృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వారి ఆత్మగౌరవంతో కూడిన జీవనానికి భరోసాగా నిలుస్తాయని అన్నారు. అదేవిధంగా సమాజంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి



ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. అలాగేప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగాపేదవారి ముఖంలో చిరునవ్వు చూడటమే మా ప్రజాసేవకు నిజమైన గుర్తింపు. అలాగేప్రతి పేద కుటుంబానికి భరోసా... ప్రతి అర్హుడికి సంక్షేమం... ప్రజల అభ్యున్నతే మా నిరంతర లక్ష్యం. అదేవిధంగాఅధికారం పదవి కోసం కాదు ప్రజలకు సేవ



చేయడం కోసమే. అలాగేపేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మున్సిపల్ పాలకవర్గం కట్టుబడి ఉంటుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్లు, ఉమ్మడి వడ్డేపల్లి మండల యువజన నాయకులు వడ్డేపల్లి అజయ్ కుమార్ , సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు మరియు మున్సిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల సేవలో అన్నదాన యజ్ఞం

- దీక్షా స్వాములకు అన్నప్రసాద వితరణ..

జనవరి 5 వరకు నిత్య అన్నదానం

- శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

అయ్యప్ప స్వాముల ఆధ్యాత్మిక సాధనకు, భక్తి మార్గంలో సాగుతున్న వారి సేవకు అన్నదానం చేయడం మహోన్నతమైన కార్యక్రమమని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అయ్యప్ప స్వాముల కోసం నవంబర్ 18 నుంచి జనవరి 5వ తేదీ వరకు ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వి. శ్రీకాంత్ గౌడ్ స్వామి, కార్పొరేటర్ కిషోర్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అయ్యప్ప మాలధారణ చేపట్టి నియమ నిష్ఠలతో దీక్ష కొనసాగిస్తున్న స్వాములకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తి, సేవ, దాతృత్వం కలగలిసిన అన్నదానం సమాజంలో ఆధ్యాత్మిక ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



నర్వ మండలంలో అభివృద్ధి పరుగులు..

- క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్వ నవంబర్ 18 ప్రజాజ్యోతి

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి అన్న గారి ఆదేశాల మేరకు..మక్తల్ నియోజకవర్గం -- నర్వ మండలం: లోని రాయచోడు గ్రామ శివారులో జరుగుతున్న 33 కెవి సబ్ స్టేషన్ పనులను వేగవంతంగా చేయాలని ఇచ్చారు, ఇదేవిధంగా లంకాలలో ప్రారంభమైన విధులను పూర్తి చేయాలని ఆదేశించారు, ఇట్టి పనులను క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగరు, కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు, అనంతర మీ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి అన్నగారి ప్రత్యేక చొరవ మరియు నిరంతర కృషితో నర్వ మండలంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి అన్నారు,.ఈ నేపథ్యంలో నర్వ మండలంలోని



లంకల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను, మరియు రాయికోడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను పరిశీలించడం జరిగిందన్నారు,. గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చేలా నూతన రహదారుల నిర్మాణం, రైతులకు మరియు ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యాలు కల్పించేలా 33 కె.వి సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు.నర్వ మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న మన ప్రియతమ నాయకులు, రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి అన్నగారికి నర్వ మండల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు, ఐ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివేకవర్ధన్ రెడ్డి శరణప్ప, బీసం రవి తదితరులు పాల్గొన్నారు.

భూ సరిహద్దుల సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం.!

- కిష్టారంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనుల పరిశీలన

- అధికారులకు అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ దిశానిర్దేశం

మహబూబ్‌నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

గ్రామ శివారు భూముల సరిహద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు. జడ్చర్ల మండలం కిష్టారం గ్రామంలో కొనసాగుతున్న గ్రామ శివారు భూముల రీ-సర్వే పనులను మంగళవారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జడ్చర్ల తహశీల్దార్ నర్సింగ్‌రావుతో కలిసి గ్రామ సరిహద్దుల కొలతలు, భూముల హద్దుల నిర్ధారణ ప్రక్రియను స్వయంగా సమీక్షించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్ల సమక్షంలో జరుగుతున్న సర్వే పనుల తీరును పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కొలతలు చేపడుతున్నారా లేదా అన్న అంశాలను తనిఖీ చేశారు. భౌతిక కొలతలు, భూముల సరిహద్దుల గుర్తింపులో పూర్తి అప్రమత్తత పాటించాలని సిబ్బందికి సూచించారు.

రైతుల సందేహాలకు క్షేత్రస్థాయిలోనే సమాధానాలు

ఈ సందర్భంగా స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో అదనపు కలెక్టర్ మాట్లాడి రీ-సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ శివారు భూముల సరిహద్దుల విషయంలో ఉన్న సమస్యలు, సందేహాలను అడిగి తెలుసుకున్నారు. శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించే రీ-సర్వే ద్వారా భూముల హద్దులపై స్పష్టత ఏర్పడటంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. భూ రికార్డులు మరింత కచ్చితత్వంతో, విశ్వసనీయంగా మారుతాయని తెలిపారు.



పారదర్శకతే ప్రామాణికంగా సర్వే చేపట్టాలి

సర్వే బృందాలు అన్ని రకాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన వివరాలను సేకరించాలని ఆదేశించారు. సర్వే విధానం, కొలతల ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా సర్వే పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు.రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దిష్ట గడువులో విజయవంతంగా పూర్తి చేసేందుకు రైతులు, గ్రామ ప్రజలు రెవెన్యూ, సర్వే శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ విజ్ఞప్తి చేశారు.

యాంటీబయాటిక్స్‌ను ఇష్టారాజ్యంగా వాడితే ఆరోగ్యానికి ముప్పు!

- విచ్చలవిడి వినియోగంతో యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ ప్రమాదం

- ప్రపంచ యాంటీమైక్రోబయల్ అవేర్‌నెస్ వారోత్సవంలో వైద్యుల అవగాహన

- ర్యాలీ, స్కిట్ ద్వారా ప్రజలకు సందేశం

మహబూబ్‌నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

చిన్నపాటి అనారోగ్యానికే వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వినియోగించడం ప్రమాదకరమని, అవసరం లేకుండా యాంటీ బయాటిక్స్ వాడటం వల్ల భవిష్యత్తులో సాధారణ ఇన్ఫెక్షన్లకు సైతం మందులు పనిచేయని పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర హెచ్చరించారు. ప్రపంచ యాంటీమైక్రోబయల్ అవేర్‌నెస్ వారోత్సవం (నవంబర్ 18 నుంచి 24 వరకు) సందర్భంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్. పావని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు ర్యాలీ, స్కిట్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ యాంటీబయాటిక్స్ కొన్ని రకాల బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల చికిత్సకు ఉపయోగపడతాయని, అయితే జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్ఫెక్షన్లకు ఇవి పనిచేయవని వివరించారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయాటిక్స్ కొనుగోలు చేసి వాడకూడదని, సూచించిన మోతాదులో, నిర్దేశించిన విధంగా మాత్రమే వినియోగించాలని సూచించారు.

మందుల దుర్వినియోగంతో భవిష్యత్తులో ప్రాణాపాయం!

అవసరం లేకుండా యాంటీబయాటిక్స్ వాడటం, తప్పుడు మోతాదుల్లో తీసుకోవడం వల్ల యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ పెరుగుతుందని తెలిపారు. దీనివల్ల బ్యాక్టీరియా మందులకు లొంగకుండా



మారి, ఇన్ఫెక్షన్ల చికిత్స కష్టతరమవుతుందని, తీవ్రమైన సందర్భాల్లో ప్రాణాపాయం కూడా ఏర్పడవచ్చని హెచ్చరించారు.

బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ చెత్తలో కలపొద్దు!

ఆసుపత్రుల్లో ఉత్పత్తయ్యే బయోమెడికల్ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలపకుండా నిబంధనల ప్రకారం వేర్వేరుగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో పారవేయాలని సూచించారు. ఈ విషయంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ర్యాలీ, స్కిట్ కార్యక్రమాల ద్వారా యాంటీబయాటిక్స్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి లాభనష్టాలు, మందుల దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు ప్రజలకు వివరించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.యాంటీబయాటిక్స్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు సమర్థవంతమైన చికిత్సా విధానాలను అందుబాటులో ఉంచవచ్చని వైద్యులు పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న సామూహిక ఇష్టలింగ మహాపూజ

- కాశీ జగద్గురు సమక్షంలో ప్రత్యేక పూజలు

నిర్వహించిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

బోయపల్లి రోడ్డులోని బసవ భవన్‌లో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. శ్రీమద్ కాశీ విశ్వారాధ్య జ్ఞాన సింహాసనాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ 1008 కాశీ జగద్గురు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వాముల వారు, శ్రీశ్రీశ్రీ 108 ష.బ్ర.శ్రీ గురు సిద్ధ మణికంఠ శివాచార్య స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ఇష్టలింగ మహాపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగద్గురువులు, స్వామీజీల ఆశీస్సులు పొందారు. సామూహిక ఇష్టలింగ మహాపూజలో భక్తులు పాల్గొని భక్తిభావంతో పూజలు నిర్వహించారు. ఇష్టలింగ ఆరాధన ద్వారా ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం, ధార్మిక విలువలు పెంపొందుతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. సామూహిక పూజా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.ఎస్. రవికుమార్, ఆవుటి శంకర్ లింగం, శ్రీశైలం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం

- మున్సిపల్ చైర్మన్‌అక్కి శ్రీనివాస్ గౌడ్.

పెబ్బేరు నవంబర్18 ప్రజాజ్యోతి

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 5వ వార్డుకు చెందిన గోపిగారి సుజాత, భర్త గోపిగారి కుక్కన్న దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శివతో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో అర్హులైన పేద ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు ఎంతో ఊరట లభిస్తుందని, నాణ్యతా ప్రమాణాలతో గృహాలను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి జమ్ములమ్మ, వార్డు అధికారులు మహేష్, మిథున్, వార్డు నాయకులు టి. రాములు, టి. కృష్ణయ్య, జి. రాములు, జి. పరశురామ్, కె. అర్జున్, పి. అరవింద్, దాసరి రాములు, పి. సునీల్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.



గోపాల్‌పేట మండలంలో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులకు గ్రామాల్లోనే కొనుగోలు సదుపాయం

రేవల్లి, నవంబరు 18 (ప్రజాజ్యోతి):

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు గోపాల్‌పేట మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండల





కేంద్రంలోని కోదండ రామస్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన కేంద్రంతో పాటు పోలికేపాడు, ఏదుట్ల, బుద్దారం, లక్ష్మీ తండా, మున్ననూరు గ్రామాల్లోనూ కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేష్, వైస్ చైర్మన్ మంద సత్యశీల రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులు కల్పించాలని, తూకం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతులకు రవాణా ఖర్చులు తగ్గనున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఐకేపీ సిబ్బంది, గ్రామ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యసన రహిత సమాజం కోసం పాదయాత్ర..

- పాదయాత్రికుడు దినేష్ కుమార్‌కు ఆలయ సిబ్బంది సన్మానం

రేవల్లి, నవంబరు 18 (ప్రజాజ్యోతి):

వ్యసన రహిత భారతదేశం లక్ష్యంగా దేశవ్యాప్త పాదయాత్ర చేపట్టిన హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన దినేష్ కుమార్ మనన్ బుధవారం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం బుద్ధారం గ్రామానికి చేరుకున్నారు. 101 రోజుల క్రితం హిమాచల్ ప్రదేశ్‌లోని కిన్నర్ కైలాష్ నుంచి ప్రారంభమైన ఆయన యాత్ర పలు రాష్ట్రాల మీదుగా తమిళనాడులోని రామేశ్వరం వరకు కొనసాగనుంది. యువతకు మత్తుపదార్థాలు, ఇతర వ్యసనాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ ఆయన యాత్ర సాగుతోంది. బుద్ధారంలోని శ్రీశ్రీశ్రీ గండి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఈఓ శర్మ, సీనియర్ అసిస్టెంట్ నాగేష్, ప్రధాన అర్చకుడు అనిల్ తదితరులు దినేష్ కుమార్‌ను శాలువాతో సత్కరించి యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా!

- ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలు

- జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు

మహబూబ్‌నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పథకం అమలుపై సమీక్షించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

రూ.2 లక్షల బీమా.. ఇక రూ.5 లక్షలకు పెంపు!

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుతం నేతన్నలు, గౌడులు, కార్మికులు, మత్స్యకారులకు అమలవుతున్న రూ.2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ కుటుంబ బీమా పరిధిలోకి తీసుకువచ్చి రూ.5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపారు. వివిధ వర్గాలకు ప్రస్తుతం అమలవుతున్న బీమా పథకాలను ఈ పథకం పరిధిలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

ప్రతి గ్రామం, వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు

రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు అన్ని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబంలోని సభ్యులందరూ పథకంలో



నమోదు చేసుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్ని ప్రచార మాధ్యమాలను వినియోగించాలని తెలిపారు.

నెల రోజుల పాటు నమోదు ప్రక్రియ

సుమారు నెల రోజుల పాటు కొనసాగనున్న నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సీఎస్ స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. పథకం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టాలి!

- తెలుగుదేశం అధికార ప్రతినిధి కొప్పుల రమేష్

నాగర్ కర్నూల్ : 18 నవంబర్ (ప్రజా జ్యోతి)



నాగర్ కర్నూల్ పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా అరికట్టి,ప్రభుత్వ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొప్పుల రమేష్,పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజలఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతోందని,ప్లాస్టిక్ వ్యర్థాలు పట్టణంలో పారిశుధ్య సమస్యలకు కారణమవుతూ,కాలువల్లో పేరుకుపోయి మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయని అన్నారు.ఈ నేపథ్యంలో పట్టణంలోని దుకాణాలు,మార్కెట్లు,హోటళ్లలో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు,వాటి వినియోగంపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి,నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తూ కఠిన చర్యలు చేపట్టాలన్నారు.ప్లాస్టిక్ కవర్లకు బదులుగాపేపర్ బ్యాగులు,బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ వ్యాపారులకు,ప్రజలకు అవగాహన కల్పించాలని,మున్సిపల్ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేపట్టి,నాగర్ కర్నూల్ పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సంబంధిత అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి,నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టాలని తెలుగుదేశం పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ,సుబ్బారెడ్డి,దివాకర్ నాయుడు నర్సింలు తదితరులు డిమాండ్ చేశారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి- కొత్తకోట ఎక్సైజ్ సీఐ గోపాల్

పెబ్బేరు నవంబర్18 ప్రజాజ్యోతి

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో ఎదగాలని కొత్తకోట ఎక్సైజ్ సీఐ గోపాల్ సూచించారు. మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో వికసిత్ భారత్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించి, మత్తు పదార్థాలను నివారిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు .కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



పెబ్బేరులో ఘనంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు.

ఒకేసారి అభిషేకాల్లో పాల్గొన్న సుమారు 200 మంది స్వాములు..

50 మంది కన్నెస్వాముల ప్రత్యేక ఆకర్షణ.



పెబ్బేరు నవంబర్18 ప్రజాజ్యోతి

కార్తీకమాసం సందర్భంగా అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్నాయిఇందులో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం కార్తీక బుధవారం పురస్కరించుకొని పంచామృత అభిషేకాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200 మంది అయ్యప్ప స్వాములు ఒకేసారి అభిషేక కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తూ అయ్యప్ప భక్తిగీతాలు ఆలపించారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణ, శరణుఘోషతో మారుమోగింది. భక్తులతో ఆలయం కిటకిటలాడింది.ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది కన్నెస్వాములు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారిగా ఇంత పెద్ద సంఖ్యలో కన్నెస్వాములు పంచామృత అభిషేకాల్లో పాల్గొనడం భక్తుల్లో ఆనందాన్ని నింపింది.అయ్యప్ప స్వామిపై భక్తి విశ్వాసాలతో నియమ నిష్ఠలు పాటిస్తూ దీక్ష చేపట్టిన స్వాములు ప్రతిరోజూ భజనలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రోజురోజుకూ పెబ్బేరులో అయ్యప్ప దీక్ష స్వీకరిస్తున్న స్వాముల సంఖ్య పెరుగుతోందని, ప్రస్తుతం సుమారు 320 మంది స్వాములు దీక్షలో ఉన్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా అభిషేకాల్లో పాల్గొన్న స్వాములు సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులకు, గురుస్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మందుబాబులకు అడ్డగా మారిన పల్లె ప్రకృతి వనం

– ప్రకృతి వనంలో కుప్పలు కుప్పలుగా మద్యం బాటీలు

– తమ బాధ్యతను మరిచిన గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ





మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 18 (ప్రజా జ్యోతి):

?పల్లె ప్రకృతి వనాల వల్ల ప్రకృతిలో మార్పులు ఏర్పడి వర్షాలు సమృద్ధిగా కురవాలన్న ఉద్దేశంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన పల్లె ప్రకృతి వనాల పేరిట ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి మొక్కలు నాటిన మొక్కలు ఇప్పుడు అవి ఒక పచ్చని వనంల మారాయి. కానీ అలాంటి ప్రకృతి వనాలను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ మరీ ముఖ్యంగా గ్రామస్తులపైన ఉంటుంది. వీరందరికీ ఎలాంటి పట్టింపు లేకపోగా ప్రకృతి వనాలు మందుబాబులకు అడ్డగా మారుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం పారేవుల గ్రామంలోని రాత్రి అయితే చాలు పల్లె ప్రకృతి వనంలోకి ప్రవేశించి కొందరు ఆకతాయిలు మద్యం సేవించి,ఖాళీ బాటిళ్లను అక్కడే వదిలేసి వెళ్లడంతో కాసేపైనా పచ్చని చెట్ల కింద సేద తీరేందుకు ప్రకృతి వనం వైపు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ పల్లె ప్రకృతి వనంలో కొందరు ఆకతాయిలు, మందుబాబులు మద్యం సేవించి ఖాళీ సీసాలను, చెత్తను అక్కడే పడేసి వనంలోని వాతావరణాన్ని కలుషితం చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా గ్రామ సర్పంచ్ గాని, పంచాయతీ సెక్రెటరీగాని పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో పచ్చదనం పెరిగి వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ గ్రామాన పకృతి వనాల పేరిట కొంత భూమిని కేటాయించి అందులో వివిధ రకాల మొక్కలు నాటి మనకు స్వచ్ఛమైన గాలిన అందించడంతోపాటు వర్షాలు మంచిగా కురవాలన్న ఉద్దేశంతో ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే గత కొంతకాలంగా కొందరు ఆకతాయిలు,మందుబాబులు ప్రకృతి వనాలను మద్యం సేవించేందుకు అడ్డాలుగా మారుస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఎలా ఎప్పుడు జరగలేదని గత కొంతకాలంగా ఇది కొనసాగుతుందని, పచ్చని పకృతి వనంలో మద్యం బాటిల్లను చూస్తే అటువైపు వెళ్లాలన్న భయం వేస్తుందని ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు ప్రకృతి వనాన్ని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రకృతి వనం పరిసరాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేసి





వీలైతే పంచాయతీ నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అంతేకాకుండా ప్రకృతి వనం లో “ఇక్కడ మద్యం సేవించడం, చెత్త వేయడం నిషేధం. అని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు, జరిమానా విధించబడును” అని స్పష్టంగా తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలి గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా మఖ్తల్ నియోజకవర్గంలో ఉన్న పకృతి వనాలను గ్రామ సర్పంచ్ లు,సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఎవరు కూడా ప్రకృతి వనాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

ఇటిక్యాల (ప్రజాజ్యోతి) నవంబర్ 18:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన ప్రభుత్వం అర్హులైన పేదలకు కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తోంది.ఈ నేపథ్యంలో అలంపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం ఎంపీడీవో కార్యాలయంలో ఇటిక్యాల మండలంలో నూతనంగా పింఛన్లకు అర్హత లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండలం పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, ఇటిక్యాల మండలం సర్పంచుల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.







పట్టభద్రుల ఓటరు దరఖాస్తుల పరిశీలనకు గడువు ఖరారు!

- జిల్లాలో 45,477 దరఖాస్తులు..

1,600 పెండింగ్

- నవంబర్ 20లోగా పూర్తి చేస్తాం:

కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కోసం అందిన దరఖాస్తుల పరిశీలనను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ భాను ప్రకాశ్ యేటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు జాబితా పునఃరూపకల్పన (డి నోవో) ప్రక్రియలో భాగంగా జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. ఫారం-18 దరఖాస్తుల పరిశీలన పురోగతిని డిప్యూటీ ఎన్నికల కమిషనర్‌కు తెలియజేశారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 45,477 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. గతంతో పోలిస్తే ఈసారి సుమారు 10 వేల దరఖాస్తులు అదనంగా వచ్చాయని తెలిపారు. వీటిలో సుమారు 1,600 దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ కోసం పెండింగ్‌లో ఉన్నాయని, వాటన్నింటినీ నవంబర్ 20వ తేదీలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, పారదర్శకత, కచ్చితత్వానికి ప్రాధాన్యతనిస్తూ నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డీఓ నవీన్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్యానికి పెన్నిధి

- సూగూరు గ్రామంలో

జవీ=ఖీ చెక్కులను

పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.

పెబ్బేరు నవంబర్18 ప్రజాజ్యోతి

పేద కుటుంబాలు వైద్య ఖర్చుల కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నారని సూగూర్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం సూగూర్ గ్రామానికి మంజూరు అయిన...మేకల బాలమ్మ – 60,000/-బి బాలశెట్టి – 15,500/-బచ్చగారి స్వామి – 8,000/-గార్దుల ఈశ్వర్ – 7,000/-లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా సహాయం కోరిన అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూగూర్ శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చగారి ఐయలు, చెనమోని చిన్నయ్య, వెంకటయ్య, వార్డు మెంబర్ చంద్రకాంత్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.









దాతల సహకారంతో నల్ల చెరువు వద్ద దోబీఘాట్‌లో నూతన షవర్ల ఏర్పాటు





వనపర్తి, నవంబరు 18 (ప్రజాజ్యోతి):

వనపర్తి పట్టణంలోని నల్లచెరువు దోబీఘాట్ వద్ద వనపర్తి పట్టణ రజక జన సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం నూతన షవర్లను ఏర్పాటు చేశారు. దినాల కార్యక్రమాలకు వచ్చే ప్రజలతో పాటు స్థానికులకు ఉపయోగపడేలా ఈ సదుపాయాన్ని కల్పించారు. ఈ పనుల కోసం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన సంధన్న గోవిందమ్మ, వెంకటన్న రూ.2,400 విరాళంగా అందించగా, మిగిలిన రూ.2 వేల వ్యయాన్ని సంఘం అధ్యక్షుడు కరాటే శేఖర్ వ్యక్తిగతంగా భరించారు. సంఘం నిధులను వినియోగించకుండా దాతల సహకారం, వ్యక్తిగత ఖర్చులతో షవర్ల ఏర్పాటు పూర్తి చేసినట్లు కరాటే శేఖర్ తెలిపారు.

పదేళ్ల నిరీక్షణకు తెర.. పెన్షన్ పథకంతో పేదల ఇళ్లలో వెలుగులు!

-సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం

కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు - ప్రజా పాలన

ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ 18:

తెలంగాణ ప్రభుత్వంలో పదేళ్ల నిరీక్షణకు చరమగీతం పలుకుతూ పెన్షన్ పథకం అమలులోకి రావడంతో హర్షాతిరేకాలు వ్యక్త మయ్యాయి.ఈ సందర్భంగా పెన్షన్ పథకాన్ని అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం బుధవారం ఎర్రవల్లి మండలం పుటనదొడ్డి గ్రామములో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎర్రవల్లి మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి,మాజీ అధ్యక్షుడు వెంకటేష్,గ్రంథాలయ చైర్మన్ నిలి శ్రీనివాస్, పియస్ సి ఎస్ మధు నాయకుడు,రైతు సంఘం అధ్యక్షుడు, సర్పంచులు లబ్ధిదరులు తది తరులు పాల్గొన్నారు.



పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది -జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్ కర్నూల్ :: 18 నవంబర్ (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని లింగాల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె.బహదూర్ ఇటీవలే హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ పాటిల్ అభినందనలు తెలిపి కానిస్టేబుల్ బహుదూర్ కు హెడ్ కానిస్టేబుల్ హోదాకు సంబంధించిన పట్టీలు అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా,బాధ్యతలు మరింత పెంచుతుందని,పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని,పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ,సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలన్నారు.



మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి.. బంగారు భవిష్యత్తును నిర్మించుకోండి!

– మాతృభూమి వొకేషనల్ కళాశాలలో విద్యార్థులకు న్యాయ అవగాహన

– డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్, నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):



మాదకద్రవ్యాల వినియోగం యువత జీవితాలను అంధకారంలోకి నెడుతుందని, వాటికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిరా



విద్యార్థులకు సూచించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్ అవేర్నెస్ అండ్ వెల్నెస్ నావిగేషన్ పథకంలో భాగంగా మాతృభూమి వొకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, వాటి చట్టపరమైన పరిణామాలపై విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాధాన్యత, వ్యసనానికి గురైన వారికి అందుబాటులో ఉన్న సహాయ సేవల గురించి అవగాహన కల్పించారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి, లక్ష్యసాధనపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. బాలు యాదవ్, న్యాయవాది అశోక్ గౌడ్, పారా లీగల్ వాలంటీర్లు సికిందర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్ళపై కూర్చొని విపనగండ్ల ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికుల నిరసన



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.

ప్రభుత్వ ఆసుపత్రులలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకపోతే పాలకులకు పుట్టగతులు ఉండవని ఆసుపత్రి బ్రాంచ్ కాంట్రాక్ట్ కార్మికులు అన్నారు. ప్రభుత్వాసుపత్రి పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ విభాగాల కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని ప్రయివేట్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని,కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించాలని ప్రతి నెల ఒకటవ తేదీని ప్రభుత్వ హామీ ప్రకారం వేతనాలు అందించాలని,పీఎఫ్ ఈఎస్ఐలు సక్రమంగా చెల్లించాలని, పండగ జాతీయ ఆర్చిత సెలవులు కాంట్రాక్టు కార్మికులకు వర్తింపచేయాలని, పెండింగ్ జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆసుపత్రి కార్మికుల ఆందోళనలో భాగంగా బుధవారం విపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు ఆందోళన



కొనసాగించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కాంట్రాక్టు కార్మికుల జీవనం అస్తవ్యస్తంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రోగుల మలమూత్రాలు ఎత్తిపోసే కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు విస్మయం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక పర్యాయాలు కార్మికులు తమ జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని దశలవారీగా అనేక పద్ధతుల్లో ఆందోళనలో నిరసనలు,ధర్నాలు, ముట్టడి ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు. ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల సేవలను పొగుడుతున్న ప్రభుత్వం మరోపక్క జీతాలు పెంచకుండా కార్మికుల ఉసురు తీస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే కాలయాపన లేకుండా కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.లేనిచో నిరవధిక సమ్మెకు కూడా సిద్ధమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ కాంట్రాక్ట్ కార్మికులు దయాకర్,గణేష్, అనిల్, మన్నెమ్మ, లింగమ్మ పార్వతమ్మ అలివేలు రేణుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నేటి నుండి సత్య సాయిబాబా జన్మదిన వేడుకలు

- పేద మహిళలకు చీరల పంపిణీ

- 20న,సాయి అన్నదాన ట్రస్ట్ వార్షిక సమావేశం

- 21న,సత్య సాయి బాబా పల్లకి సేవ

- 22న గణపతి హోమం,గాయత్రి వ్రతం



నాగర్ కర్నూల్ : 18 నవంబర్ (ప్రజా జ్యోతి)

భగవాన్ సత్యసాయి బాబా 101వ,జన్మ దినోత్సవం సందర్భంగా ఈ నెల 23న, నాగర్ కర్నూల్ స త్యసాయి సేవా సమితి,సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా,సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవాసమితి కన్వీనర్ కొండూరు బాలరాజ్,శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు హకీం విశ్వప్రసాద్,ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈనెల19న, గురువారం సత్య సాయి మందిరంలో ఎంపికచేసిన పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిదంగా ఈనెల 20 శుక్రవారం నాడు శ్రీ సత్య సాయి అన్నదానట్రస్ట్ సభ్యుల వార్షిక సమావేశం,మధ్యాహ్నము 101 రకాలతో స్వామివారికి ప్రత్యేక నైవేద్య సమర్పణ,ఈనెల 21న, (శనివారము) స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు,22వ,తేది ఆదివారము ఉదయం 9:30 గంటలకు మందిరంలో గణపతి హోమము,సాయి గాయత్రి హోమం,23 సోమవారం బాబా జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా మందిరంలో తెల్లవారుజామున భక్తులచే అభిషేకాలు,అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మధ్యాహ్నం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో రోగి సహాయకులకు అన్నప్రసాద పంపిణీని సామూహికంగా నిర్వహించి,సాయంత్రం 6:00 గంటలకు సాయి మందిరంలో సామూహిక భజన,డోలారోహణం,బాలవికాస్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు,కేక్ కటింగ్,ప్రత్యేక ప్రసాదాల పంపిణీ,ఇతర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వేణుగోపాల స్వామి భూములపై విచారణ జరిపించాలి

- దేవస్థాన ఇనాం భూములను తిరిగి దేవస్థానం పేరుపై నమోదు చేయాలి.

- సీపీఎం నేత జి. బాలయ్య

పెబ్బేరు, నవంబర్18 ప్రజాజ్యోతి



పెబ్బేరు పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవస్థానానికి చెందిన 36 ఎకరాల 31 గుంటల ఇనాం భూముల వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం మండల కార్యదర్శి జి. బాలయ్య డిమాండ్ చేశారు. దేవస్థానానికి చెందిన భూములు గతంలో అధికారుల ఉత్తర్వులతో తిరిగి దేవస్థానం ఇనాం భూములుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదైనప్పటికీ, 2018, 2019-20 సంవత్సరాల్లో కొన్ని సర్వే నంబర్లలోని భూములు వ్యక్తుల పేర్లపై ఎలా నమోదయ్యాయో అధికారులు సమాధానం చెప్పాలని కోరారు.అలాగే 2023లో 12 ఎకరాల 28 గుంటల భూమిని తహసీల్దార్ పేరుపై గిఫ్ట్ డొనేషన్‌గా రిజిస్ట్రేషన్ చేయడంపై కూడా విచారణ జరపాలని అన్నారు. దేవస్థాన భూములపై నెలకొన్న వివాదాన్ని ఆసరాగా చేసుకొని సంత కాంట్రాక్టర్లు మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండికొడుతున్నారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి భూముల రికార్డులను పరిశీలించి, అన్యాక్రాంతమైన దేవస్థాన భూములను తిరిగి వేణుగోపాల స్వామి పేరుపై నమోదు చేయాలని జి. బాలయ్య కోరారు.

స్వయంకృషితో ఎదిగి.. దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తూ ఆదర్శం

- వైకల్యాన్ని జయించి పారిశ్రామికవేత్తగా ఎదిగిన చంద్రకాంత్ సాగర్

- స్వయంకృషి ఫౌండేషన్ లోగో ఆవిష్కరించిన మాజీ మంత్రులు కేటీఆర్, నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబరు 18 (ప్రజాజ్యోతి):

90 శాతం శారీరక వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పారిశ్రామికవేత్తగా ఎదిగి పలువురు దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తున్న ప్రణవ్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత చంద్రకాంత్ సాగర్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభినందించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో చంద్రకాంత్ సాగర్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ సహకారంతో చంద్రకాంత్ సాగర్ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు లభించిందని ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. శారీరక వైకల్యాన్ని అధిగమించి పారిశ్రామికవేత్తగా ఎదగడమే కాకుండా, ఇతర దివ్యాంగులకు ఉపాధి కల్పించడం స్ఫూర్తిదాయకమని కేటీఆర్, నిరంజన్‌రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ సాగర్ స్థాపించిన స్వయంకృషి ఫౌండేషన్ లోగోను కేటీఆర్, నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు ఆత్మీయంగా మాట్లాడుకుని కలిసి భోజనం చేశారు.



వనపర్తి నియోజకవర్గానికి నాలుగు కొత్త సింగిల్ విండోలు

- రైతులకు స్థానికంగానే పంట రుణాలు, ఎరువులు, విత్తనాల సేవలు

వనపర్తి, నవంబర్ 18 (ప్రజాజ్యోతి):

వనపర్తి నియోజకవర్గ రైతులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గానికి నాలుగు నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (సింగిల్ విండోలు) మంజూరయ్యాయి. రేవల్లి, ఏదుల, సోలిపూర్, వెల్టూరు గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ, కొత్త పీఏసీఎస్‌ల ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 11న వ్యవసాయ, సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త సింగిల్ విండోల ఏర్పాటుతో ఆయా గ్రామాల రైతులకు పంట రుణాలు, ఎరువులు, నాణ్యమైన విత్తనాలు తదితర సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి. నియోజకవర్గంలోని పెద్దగూడెం--కదుకుంట్ల, గుమ్మడం--అయ్యవారిపల్లి గ్రామాలకు కూడా త్వరలో సింగిల్ విండోలు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సహకార వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొత్త సంఘాల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.





ప్రజలకు ఇచ్చిన హామీల అమలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం!

- ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి

మహబూబ్‌నగర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం లేదంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంతో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తుంటే, దానిపై అవగాహన లేకుండా ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం సరికాదన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుతో పాటు అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేపై నిరాధార విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు టంకర కృష్ణయ్య, రఘునాయక్, నవనీత, నర్సింలు, లింగం నాయక్, గోవింద్ యాదవ్, వెంకటయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



గండీడ్ మండల బీజేపీ నూతన కార్యవర్గానికి పదవీ బాధ్యతల అప్పగింత

సీనియర్ కార్యకర్తల సూచనలు, సలహాలతో ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీని ముందుకు నడిపించాలి

-- మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డిపార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కార్యవర్గం ప్రతిజ్ఞ

గండీడ్, (ప్రజాజ్యోతి):



గండీడ్ మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గానికి పదవీ బాధ్యతలు అప్పగించే కార్యక్రమం బుధవారం మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పార్టీ నియమ నిబంధనలు, క్రమశిక్షణ, పదవుల బాధ్యతలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణపై వివరించి బాధ్యతలు అప్పగించారు. నూతన కార్యవర్గ సభ్యులందరినీ శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా నూతన మండల ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ఎన్. భద్రేశ్వర్, శ్రీనివాస్‌లను ప్రత్యేకంగా సన్మానించారు.

నూతన మండల కార్యవర్గ వివరాలు:

ఉపాధ్యక్షులు:కావలి నర్సిములుసంతెం వెంకటేష్‌చాకలి బలయ్యఎం. గణేష్ గౌడ్‌మండల కార్యదర్శులు:కాకి నరేష్‌పి. వెంకట్ రెడ్డిబంటు కృష్ణకమ్మరి నర్సిములుఅముక కృష్ణమేతుకు సునీత రాంరెడ్డిఇతర బాధ్యతలు:కోశాధికారి: పట్లావత్ సంతోష్‌మహిళా మోర్చా: రాజేశ్వరియువ మోర్చా: పుల్లూరి నవీన్ యాదవ్‌కిసాన్ మోర్చా: అన్నాసారం కిష్టారెడ్డిఎస్సీ మోర్చా: దొడ్య రాములుఎస్టీ మోర్చా: జెర్పుల భాస్కర్‌ఓబీసీ మోర్చా: బండారి రఘుకార్యాలయ కార్యదర్శి: గోడుగు శ్రీకాంత్ఈ సందర్భంగా మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా సీనియర్ కార్యకర్తల సూచనలు, సలహాలు, ఆదేశాలను గౌరవిస్తూ వారిని కలుపుకొని ముందుకు సాగాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రతి కార్యకర్తను ఒక శక్తిగా భావించి అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవులు అనేవి హోదాలు మాత్రమే కాకుండా పార్టీకి సేవ చేసే గొప్ప బాధ్యతలని పేర్కొన్నారు.అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ కార్యకర్తల మార్గదర్శకత్వంలో ప్రతి కార్యకర్తను కలుపుకొని ఐక్యంగా పనిచేస్తామని, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ముందుండి తమకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. పదవులకు అతీతంగా పార్టీ కోసం ఒకే కుటుంబంలా పనిచేస్తూ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

జనసైనికుడు కుటుంబానికి పార్టీ నేత ఆర్థిక సహాయం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 18 (ప్రజా జ్యోతి):

మఖ్తల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీలో చేరి తనతో పాటు కలిసి నడుస్తూ కృషిచేసిన మునివర్ధన్ రెడ్డి జనసైనికుడు అకాల మరణం చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైన జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేయడం జరిగింది. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం దాదన్ పల్లి గ్రామానికి చెందిన మునివర్ధన్ రెడ్డి అనే రైతు ఇటీవల తనతో పాటు కొంతమంది రైతులతో కలిసి జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాటి నుండి పార్టీ ఆదేశాల మేరకు తనతోపాటు కలిసి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని, అలాంటి ఒక మంచి జన సైనికుడు అకాల మరణం చెందడం చాలా బాధాకరమని మునివర్ధన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి డాక్టర్ మణికంఠ గౌడ్ ప్రఘాడ సానుభూతి తెలియజేశారు. తనతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్త కుటుంబాన్ని ఏ విధంగానైనా ఆదుకోవాలని ఉద్దేశంతో తన వంతు సహాయంగా తన సొంత జనసైనికుడికి భార్య వీరమహిళ శ్రీలతకు డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ నాయకులు గౌడి బాల్ రెడ్డి,ఉమేష్,శివతో కలిసి ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పార్టీ బలోపేతం కోసం పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్న





ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకోవాల్సిన బాధ్యత ఒక నాయకుడిగా తనపైన ఉందని డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు.

తెలంగాణ భవనానికి చేరుకున్న రామలింగం మౌనయాత్ర

- రామలింగంను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- బిఆర్ఎస్ పార్టీకి యువతే పట్టుకొమ్మలు రాబోవు రోజుల్లో యువతకి ప్రాధాన్యమిస్తాం:కేటీఆర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 18 (ప్రజా జ్యోతి):

?మఖ్తల్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు రామలింగం మళ్లీ రావాలి కేసీఆర్ నువ్వే కావాలి కేసీఆర్ అంటూ మఖ్తల్ నుంచి మౌనయాత్రను బుధవారం తెలంగాణ భవనానికి చేరుకోవడంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్త రుద్రసముద్రం రామలింగం చేపట్టిన యాత్రను చూసి ఆయన అభినందించారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ రుద్రసముద్రం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు రామలింగం తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని 16 నియోజకవర్గాలలో 600 కిలోమీటర్లు బైక్ యాత్ర కొనసాగిస్తూ 60 దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ను కలిసేందుకు చేపట్టిన మౌనయాత్రను గత నాలుగు రోజుల క్రితం మఖ్తల్ నుంచి మఖ్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి ప్రారంభించారు.గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు రామలింగం మౌన యాత్ర బుధవారం తెలంగాణ భవనానికి చేరుకుంది.మళ్లీ రావాలి కేసీఆర్ నువ్వే కావాలి కేసీఆర్ అంటూ రుద్రసముద్రం రామలింగం చేపట్టిన మౌనయాత్రను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు.



తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పార్టీకి క్రమశిక్షణతో కలిగిన ప్రతి ఉద్యమకారుడికి రాబోవు రోజుల్లో తప్పకుండా న్యాయం చేస్తామని,బిఆర్ఎస్ పార్టీకి యువతే పట్టుకొమ్మలు అని రాబోవు రోజుల్లో యువతకు ప్రాధాన్య తీస్తామని ఆయన హామీ ఇచ్చారు. రామలింగం చేపట్టిన మౌనయాత్ర బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని కేటీఆర్ రామలింగంను అభినందించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని రామలింగం ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాన్ని వైద్య రంగాన్ని విద్యారంగాన్ని ఐటి రంగాన్ని భారత్ లోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. మళ్లీ కేసీఆర్



ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన అన్నారు. మఖ్తల్ నుంచి ప్రారంభమైన మౌన యాత్రలో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ,జగన్నాథ స్వామి,శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాలలో సికింద్రాబాద్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం తెలంగాణ భవనం నుండి ఎర్రవల్లికి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ప్రభుత్వ విప్ తెలంగాణ ఉద్యమ నేత మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మాజీ అల్లిపూర్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవుల వీరత్వానికి ప్రతీక సదర్ ఉత్సవాలు!

- హన్వాడలో ఘనంగా సదర్ సంబరాలు..

ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ నవంబర్ 18 (ప్రజా జ్యోతి బ్యూరో):

యాదవుల వీరత్వం, పశుపోషణ సంప్రదాయం, సామాజిక ఐక్యతకు సదర్ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని దున్నలను ఎత్తుతూ ఉత్సాహాన్ని నింపారు. అనంతరం యాదవ సోదరులకు సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న సదర్ పండుగ యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని పేర్కొన్నారు. పశు పోషణకు యాదవులు అందిస్తున్న సేవలు, వారి వీరత్వం, ఐక్యత ఈ ఉత్సవాల్లో ప్రతిబింబిస్తాయని అన్నారు.మన పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను



భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఇలాంటి పండుగలు గ్రామీణ సంస్కృతిని కాపాడటంతో పాటు సోదరభావం, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం



చేస్తాయని పేర్కొన్నారు.సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు, యాదవ సోదరులకు మాజీ మంత్రి అభినందనలు తెలిపారు.